

# రానున్న మహావిపత్తునకు- రక్షణ కవచం



## వేదమూర్తి - తపోనిష్ఠ - యుగద్రష్ట పండిత శ్రీరామశర్మ ఆచార్యుల గురించి - సంక్షిప్త పరిచయము

**చదవండి !** **చదివించండి !!**

మిత్రులారా !

జీవ పరిణామ క్రమములో మనలను దేవమానవులుగా తీర్చిదిద్దాలనీ భూమిని స్వర్గంగా మార్చాలని సంకల్పించి ఉద్యమించిన మహనీయుడీయన. తన తపశ్శక్తి ద్వారా స్వయముగా దర్శించి, ఆచరించి చూపిన జీవన విధానంతో కోట్లాది మానవాళిని ప్రభావితం చేసిన ఒక ప్రతిభావంతుడైన మహా మానవతావాదిని మీకు పరిచయము చేయుచున్నాము.



పరిచయం మాత్రంతోనే మీలోని అశాంతిని, లేమిని, దుర్గుణాలను పారద్రోలి మిమ్ములను వికాసమార్గంలో ధైర్య స్థైర్యాలతో పయనింపచేసెడి ఒక గొప్ప యుగపురుషుడీయన.

**జననం :** ఆశ్వీయుజ బహుళ త్రయోదశి 20.09.1911.

**జన్మస్థలము :** ఆగ్రా జిల్లాలోని అవల్ ఖేడా గ్రామం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం.

**వంశము : జననీ జనకులు :** జమీందారీ బ్రాహ్మణ కుటుంబము –

**తండ్రి:** 'రూపకిశోరశర్మ', **తల్లి:** 'దానకూన్‌వరీదేవి'.

**గాయత్రీ మంత్ర ఉపదేశకులు :** పండిత మదన మోహన మాలవ్యా వారి ఆజ్ఞానుసారం నియమిత స్థలంలో నియమనిష్ఠలతో, **5 సంవత్సరాలు సంకల్పసిద్ధికై** గాయత్రీ మంత్ర సాధన చేసిరి.



**ఆధ్యాత్మిక గురువు:** అఖండ గురుసత్తాకు ఆద్యులైన శ్రీ సర్వేశ్వరానందులవారు శ్రీరామశర్మగార్కి అనేక జన్మలనుండి ఆధ్యాత్మిక గురువు. (శ్రీ సర్వేశ్వరానందులవారి వయస్సు 700 సంవత్సరములపైమాటే). శ్రీరామశర్మగారి 15వయేట శ్రీ సర్వేశ్వరానందులవారు సూక్ష్మశరీరధారియై దర్శనమిచ్చి, గత అనేక జన్మలనుండి తనను ఆధ్యాత్మిక మార్గములో దిశానిర్దేశనము చేసి నడపుచున్నానని చెప్పిరి. దీనికి దృష్టాంతముగా (శ్రీరామశర్మగార్కి గత 3 జన్మల స్మృతులను అనగా కబీర్‌దాసు, సమర్థరామదాసు (ఛత్రపతి శివాజి గురువు) మరియు శ్రీరామకృష్ణ పరమహంస (శ్రీ స్వామి వివేకానందుల గురువు) జన్మలను గుర్తుచేసిరి. తదుపరి శ్రీరామ శర్మగా, ఈ జన్మలో చేపట్టవలసిన యుగనిర్మాణ కార్యక్రమమునకు అడుగడుగునా మార్గదర్శనం గావించిరి.

**శ్రీరామశర్మగారి సాధన:** శ్రీ సర్వేశ్వరానంద గురుదేవుల ఆజ్ఞానుసారము శ్రీరామశర్మ ఆచార్య 1926లో



అఖండదీపస్థాపనగావించిరి. ఈ దీపసన్నిధానములో 24 సంవత్సరములు, సంవత్సరమునకు 24 లక్షల గాయత్రీ మహామంత్ర పురశ్చరణలు పూర్తిచేసిరి. ఈ కాలమందు కేవలము గో సంస్కారిత ఆహారమును మాత్రమే స్వీకరించిరి. (గోవు తిని గోమయము ద్వారా విసర్జించిన బార్లీ ధాన్యపు గింజల నుండి తయారు చేసిన రెండు రొట్టెలను మరియు గోక్షీరణము నుండి లభించిన మజ్జిగ). సాధనాకాలమందు ఇట్టి ఆహారమును స్వీకరించి తన బుద్ధిని, మనస్సును, ఇంద్రియములను పూర్తిగా నియంత్రణలోనుంచుకొనిరి.

**శ్రీరామశర్మగారి సంకల్పము :** దేవసంస్కృతిని పునః ప్రతిష్ఠ చేయటానికి విశ్వమానవ వికాసము కోసము, లోక కళ్యాణార్థము గతితప్పిన మతులలో సత్సంకల్ప బలాన్ని దృఢతరం చేసి, సత్ ప్రవృత్తుల బీజాలనునాటి, అంకురింపజేసి, దయ, శాంతి, ప్రేమ, కరుణలతో వానిని వికసింపజేసిరి. తన జమిందారీ సొత్తునంతటిని వెచ్చించి, లోక కళ్యాణార్థము

మధురలో, గాయత్రి తపోభూమిని స్థాపించిరి. అటుపిమ్మట ఉత్తర భారత దేశమంతటా "యుగనిర్మాణ యోజన" కేంద్రాలను స్థాపించి, కోట్లాది మందికి ప్రేరణనిచ్చిరి. శ్రీరామశర్మగారు తన తపస్సాధనా ఫలితములను మానవాళికందించుటకై హరిద్వార్‌లో హిమాలయములచెంత ఒక కేంద్రమును ఏర్పాటుచేయ సంకల్పించిరి. ఈ కేంద్ర స్థాపనకై మరియు విశ్వామిత్ర మహర్షి తపస్సుతో పునీతమైన హరిద్వార్‌లోని గంగానదీ పరీవాహక ప్రాంతమునెన్నుకొని శాంతికుంజ్ తీర్థస్థలిని సువిశాల ప్రాంతములో నిర్మాణము గావించిరి.

దీనిలో గాయత్రీమాత మందిరము, యజ్ఞవేదికలను నిర్మించి నిత్య గాయత్రీ హోమమును కొనసాగించుచుండిరి. నిత్య గాయత్రీ హోమము ద్వారా వాతావరణములో కలిగెడి సత్ఫలితములను, మానవ మేధస్సులలో కల్గెడి సదాలోచనలను మానవాళికి ప్రత్యక్షముగా తెలియజెప్పెడి కార్యక్రమములకు శాశ్వత రూపకల్పనజేసిరి. ఈ ఫలితములు శాస్త్రబద్ధము



లైనవని, రుజువుచేయుటకై "బ్రహ్మవర్చస్సు"అనెడి ఆధ్యాత్మిక–వైజ్ఞానిక పరిశోధనా కేంద్రమును నెలకొల్పిరి – అదే విధముగా 'పతంజలి' యోగ విద్య ద్వారా ఆసన, ప్రాణయామ, కాయకల్ప చికిత్సలద్వారా మానవాళికి ఒనగూడెడి ప్రయోజనముల తెలిపెడి కేంద్రములను కూడా స్థాపించిరి.

అదే విధముగా వ్యక్తిలోని ఆలోచనా విధానమునకు వివేకము, విచక్షణలను జోడింపజేసి, వ్యక్తిత్వ నిర్మాణముగావించి, తద్వారా కుటుంబనిర్మాణము, తదుపరి సమాజ నిర్మాణమునకు కావలసిన వ్యక్తులను తయారు చేసెడి దానిలో భాగముగా అలనాటి నలంద, తక్షశిల విశ్వవిద్యాలయముల మాదిరి విద్యా బోధన గరిపెడి దేవ సంస్కృతి విశ్వ విద్యాలయమును శాంతికుంజ్ వద్ద ఏర్పాటు చేసి అనేక వందలమందికి ఉచిత విద్యాబోధన గావించుచున్నారు.

మానవాళికి జ్ఞాన గంగనందించెడి దిశగా, నాల్గు



వేదములను, 108 ఉపనిషత్తులను, హిందీలోనికనువదించి వేదమూర్తియైనారు. తన జీవితకాలమందు 3200 లకుపైగా గ్రంథములను రచించి పండితులైరి.

అఖండ గురుసత్తాలోని అనేకమంది ఋషివర్యులు లోక కళ్యాణార్థము ప్రారంభించి, అసంపూర్ణముగా వదలి పెట్టిన ప్రణాళికలను పూర్తిచేయుటకు సంకల్పించిరి. విశ్వామిత్రమహర్షి సశరీరముగా మనిషిని స్వర్గలోకమునకు పంపుటలో సఫలీకృతుడు కాజాలపోయిరి. అట్లే అరవింద మహర్షి మరియొక అడుగు ముందుకు వేసి భూమిపై స్వర్గమును దింపుటలో సఫలీకృతుడు కాజాలకపోయిరి. ఈ విధముగా మానవునికి స్వర్గమునందిచెడి దిశలో ఆగిపోయిన పై మహర్షుల ప్రయత్నములను చేబూని పూజ్య గురుదేవులు పండిత శ్రీరామ ఆచార్య ఒక వినూత్న పరిష్కార మార్గమునెంచుకొని భూమిపైనున్న మానవులను దేవతలుగా మార్చెడి ప్రణాళికకు శ్రీకారముచుట్టిరి.



సమస్తదేవతల, సమస్తఋషి సముదాయాల ప్రాణప్రతిష్టలు గావించబడిన, చైతన్యసిద్ధపీఠం – "దేవాత్మ హిమాలయాలు" రూపములో గాయత్రీ తీర్థము శాంతికుంజ్ వద్ద నిర్మించిరి. ఆయా ఋషుల ప్రణాళికలను పునరుద్ధరించి ఆచరణలోనికి తెచ్చుటకై ఈ క్రిందికార్యక్రమములు చేపట్టిరి.

1. పరశురాముని పరశువుపారలకు, ప్రతీకగా కుసంస్కారాల నాశనం, సుసంస్కారాల అభివర్ధనం.
2. భగీరథుని వలె, జ్ఞానగంగను ప్రవహింపజేసి. అజ్ఞాన నివారణ గావించి, సద్భావనలను, సదాచారాలను, పెంపొందింపజేయుట.
3. చరకుని వలె, వనౌషధులతో మానవుని గుణకర్మ స్వభావాలలో మార్పుగొనితెచ్చుట.
4. వ్యాసునివలె, ప్రజ్ఞా పురాణాల 18 భాగాలను వెలువరించుట.

5. పతంజలి వలె, యోగ విజ్ఞానాన్ని ఆధునిక మానవుల శారీరక, మానసిక సామర్థ్యాల పెంపొందించెడి రీతిలో రూపొందించుట.
6. యాజ్ఞవల్కునివలె, వాతావరణ కాలుష్యాన్ని యజ్ఞ విధానములద్వారా నిర్మూలింపజేయుట.
7. విశ్వామిత్రునివలె, గాయత్రీ మంత్రజప ప్రభావాన్ని ఉపయోగించి, సామూహిక మంత్రశక్తిని వైజ్ఞానిక పద్ధతులలో అనుసంధానము గావించుచూ సద్బుద్ధిని ప్రేరేపింపజేయుట.
8. జమదగ్ని వలె, గురుకుల, అరణ్యకాల విద్యా విధానాన్ని పునద్ధరింపజేసి ఉత్తమ సంస్కృతి సంస్కారములతో గూడిన జాతిని నిర్మించుట.
9. నారదుని వలె, యుగ సంగీతము ద్వారా జన జాగరణ కార్య క్రమాలను రూపొందించుట.



10. వశిష్ఠుని వలె, పురుషార్థ ప్రాముఖ్యత భాగ్యముకన్న ప్రబలమైనదని నిరూపించి, ధర్మాన్ని, రాజనీతిని సంధానము చేయుట.
11. ఆది శంకరుడు హిందూ ధర్మవ్యాప్తికై కృషి చేసిన రీతిలో భారతీయ సంస్కృతి - సంస్కారాలను పునరుజ్జీవింప జేయుటకై 2400 గాయత్రీ శక్తి పీఠాలను నిర్మించుట
12. పిప్పలాదునిలా మనస్సుపై ఆహార ప్రభావమును మానవాళికి తెలియజెప్పి, సాత్త్వికాహార ప్రాముఖ్యతను, మితాహార ప్రాముఖ్యతను, వారికి తెలియచేయుట.
13. సూత - శౌనకాది మహర్షుల వలె, ప్రజలను ధర్మ మార్గావలంబులనుగా జేయుటకై ప్రజ్ఞాపురాణ కథలను ప్రాచుర్యములోనికి తెచ్చుట.
14. హర్షవర్ధనునిలా, సమాజసేవకై తన సర్వస్వమును దానము చేయుట.



15. కణాదుని రీతిలో ఆధ్యాత్మికతలోని వైజ్ఞానికతను వివరించి మానవాళికి ఆధ్యాత్మిక విద్యపై జాగృతిని కల్పించుట.
16. గౌతమబుద్ధుని వలె వసుధైక కుటుంబ లాభములను మానవాళికి తెలియజెప్పి "ఒకే జాతి, ఒకే కరెన్సీ, మరియు ఒకే విశ్వము" వైపు మానవాళిని నడిపించుట.
17. ఆర్యభట్టుని వలె, అంతరిక్షములో ప్రవహించెడి వివిధ శక్తుల స్పందనలను తెలిసికొని ప్రగతి పథములో పయనించుట.
18. సంత్‌జ్ఞానేశ్వర్, చైతన్య మహా ప్రభు మరియు శ్రీరామకృష్ణ పరమహంసలవలె ధర్మ బద్ధప్రక్రియల ఆచరణను వ్యాప్తిలోనికి తెచ్చుట.

పైనుదహరించిన 18 మంది మహర్షుల కార్యకలాపాలన్నింటినీ పునరుజ్జీవింపజేసి, మానవాళిచే ఆచరింపజేయుటకై అవిశ్రాంతముగా కృషి చేసిరి, పండిత శ్రీరామశర్మ ఆచార్యులు.



పూజ్య పండిత శ్రీరామశర్మ ఆచార్య ఈ క్రింది జీవన విధానమును తానాచరించి మనకందించిరి. మన ఆచరణ విధానమిట్లుండవలయును.

1. దేవతలను, దేవుళ్ళను సుఖసంపత్తులకై యాచింపక, వానిని వరదానములుగా పొందెడి అర్హతను సంపాదించండి.
2. యాచించెడివారు, ఆజ్ఞాపించెడి హక్కును కోల్పోయెదరు.
3. నాటు-కోసుకో
4. నిరాడంబరముగా జీవించుచూ సదాలోచనతో, సదాచారములు పెంపొందించుకొనండి.
5. విజ్ఞతోకూడిన కర్మ, ప్రారబ్ధాన్ని ఖచ్చితంగా మార్చుతుంది.
6. చమత్కారాలను కోరుకొనవలదు.
7. జీవితలక్ష్యాన్ని ఎ) వ్యక్తిగత ఉపాసన బి) కుటుంబసాధన మరియు సి) సామాజిక ఆరాధన ద్వారా సాధించవచ్చును.

8. వ్యక్తిగత ఉపాసన ద్వారా లోభమును, కుటుంబ సాధన ద్వారా మోహమును, సామాజిక ఆరాధన ద్వారా అహంకారాన్ని జయించుడు.

**విశ్వమునకు రానున్న విపత్తు :** 21.12.2012 నాటికి పృథ్వీ గ్రహము మరియు ఖగోళములో అనేక ప్రళయములు సంభవించి, అధిక సంఖ్యలో మానవాళి మరియు ప్రాణ నష్టము సంభవించనున్నదని శాస్త్రజ్ఞులు, ఆధ్యాత్మికవేత్తలు మరియు భవిష్య ద్రష్టలు హెచ్చరించుచున్నారు. దీనికి జవాబుగా పూజ్య గురువులు పై ప్రమాదములను తాను ఆపివేసి ప్రాణుల రక్షించెదనని భరోసా ఇచ్చిన ఏకైక వ్యక్తి. "21వ శతాబ్ధి ఉజ్జ్వల భవిష్యత్" అని కూడా ఘంటాపథముగా చాటిన ఒకే ఒక ధీశాలి, తపస్సంపన్నుడు.

పై ప్రకృతి ప్రళయములనుండి మానవాళి రక్షింప బడవలయుననిన ఒకే ఒక సులభమార్గము గాయత్రీమంత్ర



జపము మరియు నిత్య గాయత్రీ యజ్ఞ ప్రక్రియను కొనసాగించుట అని పూజ్య గురుదేవులు సెలవిచ్చిరి.

**గాయత్రీ మంత్రము :**

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం ।**

**భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥**

**మంత్రార్థము :** ప్రాణ స్వరూపము, దుఃఖ నాశకము, సుఖస్వరూపము, శ్రేష్ఠము, తేజస్సుగల, పాపనాశకమైన, దైవస్వరూపమైన పరమాత్మను మేము అంతరాత్మలో ధరించెదముగాక – ఆ పరమాత్మ మా యొక్క బుద్ధిని సన్మార్గమువైపు ప్రేరేపించుగాక –

కావున మనమందరము పూజ్య గరుదేవుల మార్గ నిర్దేశనము ప్రకారము గాయత్రీ మంత్ర జపము మరియు గాయత్రీ యజ్ఞము సామూహికముగా చేసెదము. ప్రకృతి పర్యావరణ కాలుష్యమును తగ్గించుట తద్వారా గురుదేవుల



రక్షణతో రానున్న విశ్వవిపత్తునుండి మనలను కాపాడు కొనుచూ గురుదేవులకృపకు పాత్రులమై విశ్వరక్షణకు, మనవంతు కర్తవ్యమును పోషించెదము గాక –

**శతజయంతి :** శ్రీరామ శర్మగారి జన్మశతాబ్ది సమారోహము ఫిబ్రవరి 8, 2011 నుండి జనవరి 28, 2012 వరకు ప్రపంచమంతట నిర్వహించుటకై, శాంతికుంజ్, హరిద్వార్ పిలుపునిచ్చినది. మనమంతా ఈ ఉత్సవములలో భాగస్వాములమై, గాయత్రీమంత్ర పఠనము మరియు గాయత్రీ యజ్ఞ నిర్వహణ ద్వారా విశ్వప్రాణి రక్షణకై మనవంతు కర్తవ్యమును నిర్వహించెదము.

మరింత శక్తినిపొందుటకై గురుదేవుల సాహిత్యములోని ఈ క్రింది పుస్తకముల పఠించెదము గాక –

1) ఆత్మకథ 2) గాయత్రీ మహావిజ్ఞాన్–3 భాగములు 3) అమృత కలశం 4) క్రాంతి ధర్మి సాహిత్యము 5) మాతా భగవతీదేవి శర్మ చరిత్ర –



**మరిన్ని వివరములకు**

**ఈ క్రింది వారిని సంప్రదించవలసినది.**


**1) గాయత్రీ చేతనా కేంద్రము**

మూసాపేట, హైద్రాబాద్ – 500 018.

**ఫోన్ : 040–23700722, సెల్ : 9949111175**

**2) గాయత్రీ శక్తి పీఠము :**

నారా కోడూరు, చేబ్రోలు (మండలం),

గుంటూరు జిల్లా,

**ఫోన్ : 0863–2354440**